"ఇక వెళదాం" లేచి నిలబడి చెప్పింది స్వరలక్ష్మి వెంటనే.

* * * *

రెండేళ్ళ తర్వాత ఓ రోజు సాయంత్రం సర్వలక్ష్మి వాళ్ళిద్దరి కోసం ఎదురుచూస్తోంది. ఆమె మరిదికి పెళ్ళయింది. తోటికోడలు కాపరానికి వచ్చి వారమైంది

"టేంక్‌బండ్ దాకా వెళ్ళొస్తాం వదినా" చెప్పాడు మరిది అర గంట క్రితమే.

తన మరిది రమేష్ లా ప్రాక్టికల్ కాదు స్పందన వున్న వ్యక్తి అని సర్వలక్ష్మికి తెలుసు. అతని భార్య ఆ విషయంలో తనకన్నా ఎంతో అదృష్టవంతురాలు అని అనేకసార్లు అనుకుంది సర్వలక్ష్మి

టేంక్‌బాండ్ నించి తిరిగివచ్చాక మరిదిని చనువుగా అడిగింది.

"ఏం చేశారక్కడ?"

"ఏమిటో వదినా నా పెళ్ళానికి డబ్బు పిచ్చి తప్ప ఇంకోటిలేదు. ఏదయినా సరదాగా నాలుగు మాటలు మాట్లాడనివ్వకుండా, మీ అన్నయ్యలా మీరు ఓ స్వంత వ్యాపారం చేయకూడదు? మీది పెద్దాఫీసుగా " మీ కొలీగ్స్‌కి బట్టలు ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో అమ్మొచ్చు." అంటూ మొదలెట్టింది. చెప్పాడతను.

## లెక్కలమాష్టారి భార్య

కొత్తగా పెళ్ళయి కోటి కోరికలతో విశ్వనాథ్ ఇంట్లో కాపరానికి అడుగుపెట్టిన సింధూకు మొదటిరోజే పెద్ద అఘాతం తగిలింది.

చేబ్రోలులో వివాహం జరిపించారు సింధూ తల్లిదండ్రులు,

హైదరాబాద్‌లో లెక్కల మాష్టారుగా పనిచేసే విశ్వనాథ్ ఉదయం భార్యని సీతాఫలమండిలోని తమ ఇంటికి తీసుకువచ్చాడు. భోజనంచేసి సైకిలేసుకొని స్కూలుకి వెళ్ళిపోయాడు.

బిల్లపడుతూ దానిమీద వున్న భర్త డైరీని యధాలాపంగా తెరచి చూసింది సింధూ. అది డైరీయే అయినా, డైరీరాసే అలవాటులేని విశ్వనాథ్ అందులో డబ్బులెక్కలు రాసుకున్నాడు.

సింధూ మొదటి పేజీనుంచి తిరగేస్తూ జాగ్రత్తగా ప్రతి ఎంట్రీ చదివింది. వాటివల్ల భర్తగురించి చాలా తెలుసుకోగలిగింది. సింధూ సిగరెట్ వారానికి ఒకటో, రెండో కాలుస్తాడు ఎప్పుడయినా బార్‌కి వెళ్తాడు. ప్రతీ శనివారం రాత్రి రెండో ఆటకి సినిమాకి వెళతాడు. ఎవరితోనో కలిసి ఫస్టుడే కవర్స్ సేకరించే అలవాటుంది.

ప్రతీ ఆదివారం అజీర్తిమాత్రలు వేసుకుంటాడు. వార, మాస పత్రికలు, నవలలు అద్దెకిచ్చే లైబ్రరీకి నెలకు తొమ్మిది రూపాయలు కడతాడు. ప్రతీ శుక్రవారం కొబ్బరికాయ కొట్టి గుడిలో అర్చన చేయిస్తాడు

ప్రతీనెలా జీతంరాగానే అయిదు రూపాయలు తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కి మనిఆర్డరు చేస్తాడు.

మళ్ళీ ఏమిటది?

మళ్ళీ మొదటినుంచి ప్రతినెలా ఎనిమిదో తారీకున రాసివున్న ఎంట్రీలను చదివింది.

మహాలక్ష్మికి_50 రూపాయలు

ప్రతినెలా ఎనిమిదో తారీకు మహాలక్ష్మికి ఏభై యెందుకు ఇస్తున్నట్లు? అసలీ మహాలక్ష్మి ఎవరు? ఆపేరుగల వాళ్ళెవరూ ఆయన బంధువుల్లో లేరు.

సింధూ మనసు మనసులోలేదు. లెక్కపెడితే మొత్తం ఆరువందల ఏభై రూపాయలు తేలినది. సింధూ మనసు పరిపరి విధాలా పోయింది. తను కాపురానికి వస్తున్న ఈనెలా ఇచ్చాడు.

మళ్ళీ నెల ఎనిమిదో తేదీదాకా అంటే పదకొండు రోజులు ఓపిక పట్టింది. ఎనిమిదో తేదీ ఎప్పుడవుతుందా అని వుంది ఆవిడకి. ఆ రాత్రి యధాప్రకారం విశ్వనాథ్ డైరీలో తనారోజు చేసిన ఖర్చు రాసాడు. భర్త

TN
M1-20
425



పక్కన పడుకున్నా అతనికి సహకరిస్తున్నా సింధూ మనసు ప్రశాంతంగా లేదు. .

మర్నాడు వుదయం భర్తకన్నా ముందే నిద్రలేచి ఆ డైరీ తెరచి చూసింది.

సింధూని వెక్కిరిస్తున్నట్టుగా కనబడిందా ఎంట్రీ.

మహాలక్ష్మికి మల్లెపూలకి (నిన్న) 30 పైసలు.

మహాలక్ష్మికి-100 రూపాయలు.

"ఏమిటి కాఫీ ఇలా చేసావ్?" అడిగాడు విశ్వనాథ్ సింధూ యిచ్చిన కాఫీ తాగి.

"నా కింతకంటే చేతకాదు" నవ్వుతూ చెప్పినా వాడిగా వున్నాయా మాటలు.

"ఇడ్లీ చేయలేదే ఈపూట?" అడిగాడు విశ్వనాథ్. టిఫిన్ బాక్సులో సింధూ వుప్మా పెడుతుంటే చూసి. అతనికి మధ్యాహ్నం టిఫిన్‌గా ఇడ్లీ అలవాటు. నూనెతో చేసిన వుప్మా అంటే ఇష్టం వుండదు.

"ఆ రోలు రుబ్బలేక చస్తున్నాను" కరుగ్గా జవాబు చెప్పింది సింధూ.

భర్త వెళ్ళాక అతనిమీద ఎక్కడ లేని కసి దుఃఖంగా మారింది. వచ్చే ఏడుపుని బలవంతంగా ఆపుకుంది.

ఆయన్ని అడక్కూడదు. ప్రతీ ఖర్చు ఇలా వివరంగా రాసే అలవాటు మానేసాడు ముందుముందు జరిగేవి తెలియదు. కాని తెలుసుకొని భరించి ఇతనితో కాపురం చేయుట ఎలా? మహాలక్ష్మికి మల్లెపూలు ఎందుకు కొన్నట్లు? ప్రతి శనివారం రాత్రి రెండో ఆటకి తీసుకెళు తున్నాడా?

సాయంత్రం విశ్వనాథ్ ఇంటికి వచ్చేసరికి సింధూ మంచంమీద పడుకునివుంది.

"ఏం ఒళ్లో బాగాలేదా?" అడిగాడు పక్కని కూర్చుని అనునయంగా.

"రాత్రికి బాగవుతుందిలెండి. మీక్కావలసిందదేగా" నిప్పులు కక్కేలా చూస్తూ చెప్పింది.

"ఏమిటది?" తెల్లబోతూ చూసాడు విశ్వనాథ్. ఆమె మాటలకు మనసులో అసహ్యించుకుంటూ "లేకపోతే....లేకపోతే...."

ఏడుపు ఆపుకోవడం సింధూతరం కాలేదు యీసారి.

"అసలు సంగతేమిటో చెప్పి ఆ తర్వాత ఏడు."

"మీకా మహాలక్ష్మి వుండగా నన్నెందుకు కట్టుకున్నారు?"

"ఏ మహాలక్ష్మి?"

తక్కున లేచివెళ్ళి డైరీతెచ్చి ఎనిమిదో తారీకున విశ్వనాద్ రాసిన రెండు ఎంట్రీలు చూపించింది, చెప్పింది.

"ఈ మహాలక్ష్మి"

సంగతి అర్థం కాగానే ఫక్కున నవ్వాడు విశ్వనాధ్.

"డేమిట్. మహాలక్ష్మి నాన్నగారికి ఎలక్ట్రికల్ షాపు వుంది ఈ గ్రైండర్ తీసుకోవాలని నెలనెలా ఏభై ఆమెకిస్తున్నాను. నిన్న జీతం రాగానే ఆఖరి వాయిదా కట్టేసాను. ఈవాళ సుమతీ గ్రైండర్ తెచ్చిచ్చింది కావాలంటే ఆ టేబుల్మీద పాకెట్ విప్పిచూడు."

"మల్లెపూలు ఎందుకు కొన్నారు?"

"నిన్న చిల్లర లేకపోతే అడిగి తీసుకుంది. ముప్పై పైసలు ఇవ్వటం మర్చిపోతే మళ్ళీ తీసుకునేదెట్లా అని రాసాను" ఆ ఎంట్రీ కొట్టేశాడు

"పొద్దున్న ఇచ్చింది. నాకు ఇడ్లీ ఇష్టం కాబట్టి నీచేత రుబ్బించడం ఎందుకని ఈ గ్రైండర్ కొన్నాను. మహాలక్ష్మి వయసెంతో తెలుసా? పన్నెండు. నా స్టూడెంట్."

సింధూకి తన చిన్న మనసుకి తనమీద తనకే సిగ్గేసింది.